కామెడీకథ

# శృంగభంగం

గుత్తొంకాం( ం కూర, క్రొత్తావ కాయ, పప్పు పు )సుల్తో సుష్టుగా భోంచేసి, లెండింగ్ లైబ్ర వాడిచ్చిన వార, పక్ష, మాస పత్రికలతో శేషతల్ప )ాయిలా పవళించి సత్యభామాదేవి గారు రెస్టు తీ )కుంటున్నారండ హోయ్ అని మొదలుపెట్టడంతో )న కథకి నాందీ ప్రస్తావన అయిందన్నమాట!

వార పత్రిక చూడడం పూర్తిచేసి 'చండి' స్త్రీ ్రతంత్ర్య సమర యోధుల మాస పత్రిక పేజీలు యథాలాపంగా త్రిప్పుతూ, )ావారిని నేనెలా లొంగదీసుకున్నాను?' వ్యాసరచన పోటీలో ప్రథమ బహు )తి 500 రొక్కం పొందిన వ్యాసం, ప్రక్కనే ఉన్న ఫొటో చూసి, ఎగిరి పడ్డం )నై రచయిత్రి పేరు కోసం వెతికిందావిడ. 'వి. అనన్య' అన్నది చూస్తూనే మిడిగ్రుడ్లు పడ్డాయి! వేగంగా చదవడం మొదలుపెట్టింది. పూర్తి చేస్తూనే ఆవిడ ముఖం పీల్ చేసిన తెల్ల చిలకడ దుంపలా పాలిపోయింది. తల'పట్టుక్కూలబడింది. అంతలోనే- ఒక నిమిషం రెస్టు తీసుకుని-ఆవిడ బుర్ర మళ్లీ పని చేయడం ప్రారంభించిందన్న దానికి నిదర్శ )ాగానా అన్నట్టు ''హేవం డోయ్!'' అంటూ పెడబొబ్బ పెట్టింది.

ఇన్ని తమలపాకులు బుగ్గన బిగించి, వరండ )ో ఈజీ చైర్లో కూర్చుని, ప్రశాంతంగా దిక్కులు చూస్తున్న నరసింహంగార )ఆ రంకెతో ఎగిరి బెడ్రూంలోకి వచ్చిపడ్డారు.

''ఇది చదవండి'' హుంకరిస్తూ పత్రిక ఇచ్చిం )సత్యభామ.

అంతా చదివి ''ఆహా! బ్రహ్మాండంగా రాసిందే )లాగూ ఈమధ్య కథలూ కాకరకాయలూ తెగ రాస్తోందిగా! ఎంతైనా నీ కు )ురే కదే! ఈ విషయంలో దానిక్కాకపోతే ఇంకెవరికొస్తుంది పస్తుప్రైజు ! )రేగుడ్...నన్ను చూడు! పేరులో 'సింహం' అని ఉండి కూడా నీ ధాష్టీకాని )వెరచి 'గ్రామసింహం'లా నువ్వేం చెప్తే దానికి బుర్రూపుతూ, ఐ మీన్... త )ాడిస్తూ, ఐ మీన్...''

''చాల్లెండి సంబడం! వెధవ అసంబద్ధప్రేలా )పలూ మీరూనూ!'' ఉరిమింది సత్యభామ. ''ఇది ఇలా రాసి పీకల మీదికి )చ్చింది గదండీ! చేసేదేదో 'గప్‌చిప్ సాంబార్ బుడ్డీ' అని చేసెయ్యాలిగానీ )పత్రికలకెక్కి సవివరంగా రాస్తారుటండీ''

అయోమయంగా చూశారాయన.

''అదేమిటీ? ఇంచక్కా చుట్టుప్రక్కలున్న ఆ )మ్మ పోశమ్మలందరికీ మా అమ్మాయెలా మొగుణ్ణి కొంగున కట్టుకుందో )ాశారా? ఇక నుంచి మీ అమ్మాయిల్నందర్నీ మా అమ్మాయి దగ్గర ట్రైని )కి పంపించండి. ఫస్ట్ పది మందికీ ఫీజులో 10 శాతం తగ్గింపు'' భార్య )ముఖం చూసి, గండిపడ్డ వాగులా తక్కున ఆపేశారు నరసింహంగారు.

''నా శ్రాద్ధం! హయ్యో! అయ్యో! మీకున్న )్త మతినీ చెదలుగానీ తినెయ్యలేదు కదా! దాని అత్తగారూ వాళ్లూ చదివితే )ర్మాస్కుని ఊరుకుంటారుటండీ! అది రాసినది మా పిల్ల కాదని బొంకడ )కి కూడా వీల్లేకుండా ఇది ముప్పై రెండు పళ్లూ పడేలా ఇకిలించుకుంటు )మరీ ఉన్న క్లోజప్ ఫొటో పంపింది. ఏం అనర్థం జరుగుతుందో ఏమిటో!''

దెబ్బతో జ్ఞానోదయమైంది ఆయనకి. తన ) )న్నే పెళ్లున విరిచి, నమలకుండానే గుటుక్కున మింగేయగల దేవాంతకుర )ైన వియ్యపురాలిని తల్చుకుని భయంతో కాళ్ల లొటలొటలాడడంతో ఉన్నపళంగా తపుక్కున చతికిలబడ్డారు నరసింహంగారు!

★★★

''ఆయన ఆఫీసు పనిమీద ఊరెళ్లారమ్మాయ్! రేపుగానీ రారు. కాలక్షేపానికి ఏదైనా పత్రిక ఉంటే ఇద్దూ!'' అని అడిగి తెచ్చుకున్న పత్రికని ఒళ్లో పెట్టుకుని నేతి మిఠాయిలు చప్పరించుకుని మరీ తింటూ చిద్విలాసంగా పేజీలు తిప్పుతున్నారు మహంకాళీ దేవిగారు! (ఆవిడకా పేరు నేను పెట్టలేదండోయ్! వాళ్ల అమ్మగారే పెట్టారు. ప్రతి కాన్పులో పిల్లలూ ఏదో రకంగా చచ్చూరుకుంటుండటంతో కాళికాదేవికి మొక్కుకున్నాక పుట్టిన పిల్లకాయ బ్రతికి బట్టకట్టటంతో ఉత్త'కాళి' ఏం ఖర్మ అని ఏకంగా 'మహంకాళి' అని పేరు పెట్టారట. దెబ్బకి ఆ యమధర్మరాజుగారే భీతితో 'ఓర్నాయనోయ్' అని తోక ఝాడించేయటంతో బ్రతికిన సదరు పిల్లకాయే ఇప్పుడు కాళ్లు బారజాపుకుని పత్రిక చదువుతున్న యాభై ఐదేళ్ల మహంకాళమ్మగారు)

అలా పత్రిక తిరగేస్తుండగా ప్రథమ బహుమతి పొందిన వ్యాసం ఉన్న పేజీ రానే వచ్చింది. ఎదురుగా మొహంలో మొహంపెట్టి వెక్కిరిస్తూ నవ్వుతున్నట్టున్న అనన్యని ఆశ్చర్యంగా చూసిన వెంటనే ''మావారిని నేనెలా లొంగదీసుకున్నాను'' అన్న టైటిల్ మీద కళ్లు పడడంతో ఆవిడ భృకుటికొక బ్రహ్మముడి పడింది.

వ్యాసం మొదట్లో బాగానే ఉన్నా పోనుపోను ఆవిడ బ్లడ్ ప్రెషర్ సరసరమంటూ పైకెక్కిపోనారంభించింది.

''నేనింత వరకూ చెప్పిందంతా మీకూ అంతో ఇంతో తెలిసే ఉండవచ్చు. ఇంక మీదట చూడండి నా తడాఖా! ప్రాక్టీస్ బిఫోర్ యు ప్రీచ్! అన్నది నేను అక్షరాలా నిజం చేసే టైప్. చెప్పబోయేవన్నీ నేను ఆచరించినవేనని వేరే చెప్పక్కర్లేదనుకుంటాను''

పెళ్లయిన కొత్తలో జీన్స్ టీ షర్ట్‌లలో పోతున్న ఓ అమ్మాయిని కాస్త వాపిరిగొట్టు ముఖంతో చూశారని అనుమానం వచ్చిందో లేదో నడిరోడ్డు మీదే ఆ అమ్మాయి ఎదురుగానే- మధ్య మధ్యలో నైస్‌గా ఆ అమ్మాయికే తగిలినిస్తూ- అక్కడికక్కడే ఆయన దుమ్ము దులిపేశాను. మరి జన్మలో ఆయన తలెత్తి రోడ్డుమీద నడిస్తే ఒట్టు. ట్రై చేసి చూడండి మీరూ...

ఆడదే వంట చెయ్యాలా ఎల్లప్పుడూ? మీరే ఆలోచించండి. అందరికీ సెలవైన ఆదివారం కూడా గొడ్డుచాకిరీ నుండి మనకి విముక్తి ఉందా? లేదు! అందుకే మనమే హాలిడే తీసుకోవాలి. అదీ గవర్నమెంట్ హాలిడే... అంటే శని, ఆదివారాలన్నమాట. మీరు వంట చెయ్యకపోతే నేను ఒక్కర్తినీ హోటల్‌కి పోయి తింటాను. మీరూ, పిల్లలూ మీ ఏడుపు మీరేడవండి అనే సరికి- చూస్కోండి, నాకు వారానికి రెండురోజులు హాయిగా ప్రక్కిళ్ళ వాళ్ళతో సుత్తేసుకునే ఛాన్సు దొరికింది. మనం ఒక్కళ్ళం ఒంటరిగా హోటల్‌కెళ్తే వాళ్ళకొచ్చే తలవంపులూ, ప్లస్ పిల్లరాక్షసుల కాకిగోల, ఆపైన హోటల్ ఖర్చులూ తల్చుకుని, వాళ్లే నోరు మూసుకుని వంట చేస్తారు. కనుక సోదరీమణులారా! ఈ అస్త్రం ప్రయోగించి చూడండి, తిరుగుండదు!!

తొంభైతొమ్మిది శాతం మొగా(గు)ళ్ళు ఇంట్లో ఎంత ధాష్టీకం చూపించినా రోడ్డుమీద నలుగురి మధ్యలో అరుపులు, వాదనలు ఇష్టపడరు- అన్నది మీరంతా తెలుసుకోవలసిన చిదంబర రహస్యం!

ఎంత అడిగినా షిఫాన్ చీరో, పట్టుచీరో మీవారు కొనిపెట్టడం లేదా? ఈ సారి పెద్ద సిల్క్ ఎంపోరియం ముందునించి వెళ్తున్నప్పుడు సడెన్‌గా ఆగి ''నా మొఖానికి ఒక్క మంచి చీరైనా లేదు మొర్రో అని ఎంత చెప్పినా వినరేమండీ?

ఇప్పుడు కొనిపెట్టండీ, ప్లీజ్, ప్లీ...జ్'' రోడ్లో వినిపించేలా స్వీట్‌గా రిక్వెస్ట్ చెవ పుణ్యమా అని, ఇప్పుడు డబ్బులు తీసు అస్కారమే లేదు.


బైదిబై, నాకు పన్నెండు కంచిపట్టుచీ తాగుడు లాంటి అలవాట్లు ఉన్నాయా? వినడం లేదా? మా వైవాహిక జీవితం మె ఒక్కసారి, అదీ ఫ్రెండ్ బలవంతానట, ( మరి తాగితే ఒట్టు! అదేమిటో తెలుస కదూ!? మరేం లేదండీ- మొగుడుగా రాగానే, వీలైతే రోడ్డుమీదే నుంచోపెట్టి మీద కుమ్మరించి, ఆపైన నిషా దించడా

అని పెద్ద గొంతుకేసుకుని నాల్గు ండి. దబ్బాల్! ఈ క్రెడిట్ కార్డుల ని రాలేదుకదా అన్న గొణుగుడికి

ఉన్నాయ్. మీ వారికి సిగరెట్లు ఫ్లస్ రెంత కాళ్ళావ్రేళ్ళా పడ్డా ఆయన లైన ఈ ఆరేళ్ళలోనూ ఆయన ఒకే గొచ్చారు. నా ట్రీట్‌మెంట్ తర్వాత ోవాలని మహా ఉత్కంఠగా ఉంది తాగేసి అర్ధరాత్రి గుమ్మంలోకి బక్కెట్టుడు నీళ్ళ నెత్తి కన్నట్లు ఆ

మునకలై పోతున్న పర్వతమ్మ అది గమనించనే లేదు. పాపం!!

''ఏమండోయ్! మీ కోడలు బహుచక్కని వ్యాసం రాసింది. చదివారో లేదోనని తెచ్చాను. ఫస్టుప్రైజు వచ్చింది సుమండీ...''



చెంపా, ఈ చెంపా ఛెళ్ళు ఛెళ్ళున వాయ కేన్సరో, హార్ట్ ఎటాకో వచ్చి 'హరీ' పోవాలా?'' అంటూ లబ లబ మొత్తు ఆయన్ను మొత్తి, అరున్నొక్క రాగం అంతే...''

ఆ వ్యాసం సగం చదివేసరికే అంత మిఠాయిలు పచ్చి కాకరకాయల్లా గ పనైంది మహంకాళిగారికి!

పట్టరాని ఆగ్రహంతో పూనకం వ వున్న సమయంలో ''పుండుకు పుల్ల మె గారు భారీ కాయాన్ని ఈడ్చుకుంటూ గున్న ఏనుగులా గునగునా వచ్చేసింది.

ఆవిడ చేతిలో సగానికి మడవబడి, వ్రేలితో సహా రెడీగా ఉంది 'చండి' ప(

అది చూస్తూనే ఉక్రోషం ఇబ్బడి మహంకాళి.

పొగరుగా ఉండే మహంకాళిని నేలా చేసేందుకు ''భలే ఛాన్సులే భళా

చి పారేసేయండి. ''మీరు ఏ లివర్ ంటే నేనూ పిల్లలూ గోదారి పాలై ని, మధ్య మధ్య సందర్భోచితంగా రమైలు వినిపించేలా అందుకోండి.

కూ అమృత గుళికల్లా అనిపించిన తుకడ్డం పడి, కళ్ళు తేలేసినంత

పట్లు ఊగిపోసాగింది. దిక్కుతోచక పడన్నట్లుగా'' ప్రక్కింటి పర్వతమ్మ త్సాహంతో వేగంగా నడవబోయి,

నన్య వ్యాసం దగ్గర ఆవిడ చూపుడు .

ముబ్బడి ఐపోగా ఉరిమిచూసింది

కొంచుకు అని తల

మీరా చంద్రశేఖర్

లటక్కున ఆ పత్రికను లాక్కుని 'బర్రు బర్రు' మని నాలుగు ముక్కలుగా చింపిపారేసింది మహంకాళి.

''తలుపులు తీసి ఉన్నాయి కదా అని ఇంట్లో జొరబడిపోవడమేనా? బైటికి నడు-ఊ!'' అంటూ అరిచింది పట్టరాని ఆగ్రహంతో చిటపట్లాడిపోతూ.

ఆవిడకి కోపం తెప్పిద్దామని, తలవంపులు చేద్దామనీ ఎగురుకుంటూ వచ్చినా ఆవిడ మరీ ఇంతలా రెచ్చిపోవడంతో భయపడి వెనక్కి తిరుగుతూ అక్కడ టీపాయ్ మీద అనన్య వ్యాసంగల పత్రికారాజం ఉండడం చూస్తూనే పర్వతమ్మగారికి సర్వం ఆకళింపైపోయింది. ఇనుమడించిన ఉత్సాహంతో, ఆ మండుటెండలో పడి, నాల్గురోడ్ల అవతల వున్న బజార్లో ఇంకో ''చండి'' కాపీ కొని, తెచ్చి ఆ పేట పేటంతా అనన్య ఎవరో, ఏమిటో అంతా 'టాంటాం' వేసేసింది.- అదీ ఆ సాయంత్రం లోపే!!

దెబ్బతిన్న పులిలా కూర్చుని, చుట్టుప్రక్కల వాళ్ళ చూపులూ, గుసగుసలు అర్థమై మరింత ఘూర్ణిల్లుతూ ఆ రాత్రి నిద్రాహారాలు లేకుండా, మర్నాడు టూర్నుంచి తిరిగొచ్చిన భర్తకి చింతనిప్పుల్లాంటి కళ్లతో, రేగిపోయిన తలతో, కొరివి దయ్యంలా సాక్షా

త్కరించింది.

అయితే పిచ్చుక్కి, బ్రహ్మాస్త్రానికీ దేని పడితే దానికి, ఎంత చిన్న విషయ మైనా సరే, అమితమైన కోపోద్రేకాలతో ః ంచుకుపడిపోయింది. భార్యామణి గారి చిత్ర విచిత్ర రూపధారణలన్నిటికీ ఒ గా అలవాటుపడిపోయిన ఆ మహా నుభావులుగారికి కూడా ఈ అవతారం చూసి, ''పెద్దదే ఏదో అయ్యింది రోయ్ దేముడోయ్'' అని భయం వేయ మేకాక, 'ఆ కోపానికి తనే కారకుడా' అన్న టెన్షన్‌తో ఇటు ఇంట్లో వేసిః కాలు వెనక్కి తీసుకుని పలాయన మంత్రం పఠించడం దేహారోగ్యానికి మం చేమోననే మీమాంస కలిగిన సమయంలో...

వాళ్ళు పెళ్లైన ఈ మూడుంపావు దశ ద్దాల్లోనూ, జరగని ఓ వింత జరిగింది.

ఆవిడ ఒక్కటంటే ఒక్క మాటా, తి ట్టా లేకుండా మౌనంగా (!!!) ఓ పత్రిక అందించింది. ఆవిడ వేలుపెట్టి చూ ంచిన చోట మొదట ఆశ్చర్యంతో చదవడం ప్రారంభించినా పోను పోను ంతా ఆకళింపై, పూర్తిచేస్తూనే మూడో ప్రపంచయుద్ధానికి ముమ్మరం సన్నాహాలు సాగిపోతున్నాయని గ్రహించేశాడాయన.

దాంతో, ఆవిడని కాస్త చల్లబరిచే సదు శంతో–

''దాందేముందే కాళీ, నిన్ను చేసుకునే ముందర 'వీరాం' జనేయులుగా ఓ వెలుగు వెలిగినా, నిన్ను చేసుకుని తరిం క 'నేతిబీరకాయలో నెయ్యిలా' నాలోనూ 'వీర' అన్నది లేకుండా పోల మన వాడూ నాలాగే పెళ్లాం చేతిలో...'' విషయాన్ని లైట్‌గా తీసుకోవ చెబుదామనుకున్నారాయన.

''ఆ! 'వీర' ఎందుకూ? మీ మొహానికి ఆంజనేయులు' అన్న పేరే సార్థక నామధేయంలా అతుకుతుందిలెండి.'' ఫె న వచ్చింది జవాబు.

''చాలా అలసిపోయి వచ్చాను. కాస్తం కాఫీ'' అంటూ బాత్రూంలోకి జారుకున్నారు ఎప్పటిలాగానే పలాయన ః నం చిత్తగిస్తూ...

కానీ కోడలిపిల్ల గతేమవుతుందా అః ఆయన హృదయం ద్రవించిపోయింది.


తర్వాతి కార్యక్రమాలు ఫాస్ట్ ఫార్వర్డ్‌లో జరిగిపోయాయి.

ఆ సాయంత్రానికల్లా 'స్టార్ట్ ఇమీడిఏ ట్లీ' అన్న టెలిగ్రాం అందుకుని వెంటనే బయల్దేరాడు వాళ్ల పుత్రరత్నం చిర జీవి.

భర్త ఎన్నో విధాల బ్రతిమాలి, బామా ఎట్టకేలకు ఆపగలగడం వల్ల ఆ అభాగ్యుడు, అదే చిరంజీవి కాస్త కాఫీ, ఏను తీసుకుని స్థిమితపడేదాకా ఆవేశం అంతా ఉగ్గబెట్టుకుని ఉక్కిరిబిక్కి ోతున్న మహంకాళి ఆ వెంటనే రంగంలోకి 'దభీలు'మని దూకింది.

''ఇది నువ్వు చదివావుట్రా?'' పత్రి అందించింది నాందీ ప్రస్తావన 'షురూ' చేస్తూ...

''ఓ! పబ్లిష్ అయ్యాక వచ్చిన కాంప్లిమెం టరీ కాపీని నాకే ఫస్ట్ చూపించిందమ్మా''




''పెద్ద ఉద్ధరించి తవ్వి తలకెత్తింది లేరా! అది రాసినవన్నీ నిజమేనా?... ఆ... అయితే ఉన్నమాటే రాసిందన్న మాట! ఓర్నాయనోయ్! ఇది ఇలాంటిదా? ఇలాంటి గంపగయ్యాళితో ఎలా కాపురం చేస్తున్నావురా? సహించి ఊరుకోడమేనా? నాల్గు తన్ని దాని పొగరు అణగ గొట్టాలని నీకెప్పుడూ తోచలేదుట్రా?''.

'లేదు'న్నట్లు తల అడ్డంగా ఊపుతున్న కొడుకుని చూసుకుని–

''ఛీ! నువ్వేం మగాడివిరా? నా కడుపున చెడబుట్టావు కదరా!'' ఆవేదనతో, దుఃఖంతో గొంతు జీరబోగా కోపంగా అడిగింది.

''అమ్మా! నువ్వేమంటున్నావో నాకు అర్థం కాలేదు'' అయోమయంగా చూశాడు చిరంజీవి.

''ఓరినీ! పెళ్లాం చెప్పుచేతల్లో ఉండడానికి నీకు సిగ్గులేదుట్రా? అదెలా చెప్తే అలా ఆడటానికి నువ్వేమైనా వాజమ్మవిట్రా? పెళ్లాం నీ కాలిక్రింద చెప్పులా ఉండాలిగానీ, హవ్వ! నువ్వు దాని కాలిక్రింద చెప్పులా ఉండటమేవిట్రా? అప్రదిష్ట!'' మండిపోతూ హూంకరించింది మహంకాళి.

''మరి... మరి... నాన్న కూడా అలాగే ఉంటున్నాడు కదమ్మా! చిన్నప్పట్నించీ నువ్వు నాన్నని అదిలించీ, గదమాయించీ, అరిచి గీపెట్టీ, నువ్వేం చెప్తే అలా చేసేలా చూస్తూండడంతో అదే అలవాటై పోయిందమ్మా! నాకేం అనన్య ప్రవర్తన కష్టతరంగానూ, తప్పు ఉన్నట్లూ ఎప్పుడూ అనిపించలేదు...''

''అలా చద్దిపిండంలా మాట్లాడతావేమిట్రా? బొత్తిగా లోకజ్ఞానం లేదు. చవట వెధవా! మీ నాన్ననలా ఉండమన్నానుగానీ, నిన్నుట్రా? నా భర్తగా ఆయన నా చెప్పుచేతల్లో ఉండాలనుకోవడంలో తప్పులేదు. కానీ నా కొడుకు నొక వెర్రివెంగళప్పని చేసి ఆడిస్తున్న కోడల్ని నేను క్షమించి చూస్తూ ఊరుకుంటాననుకున్నావుట్రా?''.

''నీకో రూలూ, తనకో రూలూ అంటే మరి... అనన్య ఒప్పుకోదేమోనే అమ్మా'' తన కేకలకీ, తిట్లకీ భయపడి నంగి నంగిగా అంటున్న కొడుక్కేసి సాలోచనగా చూసిందావిడ.

అతని అనుమానం సెంట్‌పెర్సంట్ రైటనీ, తన ప్రవర్తనలోనే తప్పుందనీ తనకీ తెలుసు. కానీ మొగుడు తన చేతిక్రింద ఉండాలిగానీ, కొడుకు కోడలి చెప్పుచేతల్లో ఉండటం ఎంత హైన్యం!! హవ్వ! ఎవరైనా వింటే నవ్విపోతారు! అలాంటిది తను భరించలేదు. పైగా వీడిలా చవటలా, వెర్రివెంగళప్పలా తయారవ్వడానికి తన ధాష్టీకం, నోరుపెట్టుకుని పడిపోవడాలే కారణమనీ తెలుసు. తనెప్పుడూ వాణ్ణి నోరెత్తనిచ్చేది కాదు. మరి పెళ్లాం దగ్గర మాత్రం నోరెత్తాలనీ, నాలుగూ అడగాలనీ, కోపం వస్తే నడ్డిమీద నాలుగు వడ్డించాలనీ వీడికెలా తోస్తుంది? ఛ! వీడ్నిప్పుడు పరిస్థితినర్థం చేసుకుని 'మగాడిలా' 'మేఛో' చిరంజీవిలా ప్రవర్తించేలా ఎలా చేయాలీ? దీర్ఘాలోచనలో పడింది.

అంతలోనే ఆవిడ మస్తిష్కంలో ఒక ఫార్టీవాట్స్ బల్బు వెలిగింది– బలహీనంగా మిణుకుమిణుకుమంటూ...

అంతే, ఆవిడ ప్లేటు ఫిరాయించేసి, మెత్తగా, నిదానంగా మాట్లాడ్డం మొదలుపెట్టింది.

''ఒరేయ్! మీ నాన్నని నా అదుపాజ్ఞల్లో పెట్టుకున్నానన్నావు. కానీ, ఏనాడైనా అగౌరవంగా చూశానుట్రా? ప్రతి పండక్కీ, నోముకీ, నా పుట్టినరోజుకీ, మా పెళ్లిరోజుకీ ఆయన పాదపూజ చేసి, కాళ్ళు కడిగి, కళ్ళకద్దుకుని ఎంత ప్రేమగా, గౌరవంగా చూస్తున్నాను? ఇప్పటికీ అంతే. మరి నీ పెళ్లాం ఇలా చేస్తుందిరా? అదీగాక, రోడ్డెక్కి ఎవరికైనా మా ఆయన నా చేతిలో కీలుబొమ్మ! అని డప్పువేసి మీ నాన్న పరువు గంగలో కలిపానుట్రా?''

''అవునే అమ్మా! నువ్వెప్పుడూ అలా చేయలేదు'' అప్పుడే అర్థమవుతున్న వాడిలా అన్నాడు చిరంజీవి.

''గుట్టు రట్టు చేసుకుంటారా ఎవరైనా? నువ్వన్నదే రైటని ఒప్పుకుంటున్నానేరా! మీ నాన్నని నేను కంట్రోల్ చేసినట్లే నీ పెళ్లాం నిన్ను చెయ్యడంలో తప్పులేదనుకో. పోనీ, 'మా ఆయన నొక దేభ్యం, నేనెలా ఆడిస్తే అలా ఆడ

# హలో ఫ్రెండ్

**ఎం.విశ్వ**

చదువు:బి.కాం, వయసు:23సం.లు, హాబీలు:ప్రకృతి ఆరాధన, అడ్రస్:ఎం.విశ్వ, కేరాఫ్ నందకుమార్, ఇం.నెం:8-65-బి, కుమ్మరవీధి, గూడూరు-524101

**జి.రాజ్‌కోటి**

చదువు:బి.కాం, వయసు:21 లు, హాబీలు:సంగీతం, అడ్రస్:జి.రాజ్‌కోటి, కేరాఫ్ కో సునీ ల్‌కుమార్, కుమ్మరవీధి, గూడూరు-524101

**ఎం.వై.ఎన్.రాణా**

చదువు:బి.ఏ, వయసు:25సం.లు, హాబీ కలం స్నేహం, అడ్రస్:ఎం.వై.ఎన్.రాణా, సన్నాఫ్ ఎం. నికు, పెరుసోముల, కోయిలకుంట్ల, కర్నూలు జిల్లా-3166

**ఎం.మక్బూద్ అలీఖాన్**

వయసు:27సం.లు, హాబీలు:కలం హం, అడ్రస్:ఎం.మక్బూద్ అలీఖాన్, ఇం.నెం:2/171- థర్డ్ లేన్, బాలాజీనగర్, కడప-516001

**జి.రమేష్**

చదువు:బి.కాం, వయసు:26సం.లు, హాబీలు:టీ.వీ చూడడం, అడ్రస్:జి.రమేష్, ఇం.నెం:1052/డి, శాంతిన గర్, గుంతకల్, అనంతపురం జిల్లా-515801

**అల్లూరి శ్రీనివాసరాజు**

చదువు:ఎం.కాం, వయసు:24సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్: అల్లూరి శ్రీనివాసరాజు, స్ట్రీట్ నెం:2, ఇం.నెం:251 ఎం.ఐ.జి, కె.పి.హెచ్.బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-72

**పి.రాజు**

చదువు:పదవతరగతి, వయసు:17సం.లు, హాబీలు:సినిమాలు చూడడం, అడ్రస్:పి.రాజు, సన్నాఫ్ బాల్‌చందర్, ముస్తాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లా-505032

**పి.శ్రీనివాసరావు**

చదువు:పదవ తరగతి, వయసు:20సం.లు, హాబీలు:మ్యూజిక్, అడ్రస్:పి.శ్రీనివాసరావు, కొరసవాడ, శ్రీకాకుళం-532214

**పి.శ్రీనివాసరావు**

చదువు:బి.కాం, వయసు:20సం.లు, హాబీలు: క్రికెట్, అడ్రస్:పి.శ్రీనివాసరావు, సన్నాఫ్ వెంకన్న, కోమటి వీధి, లక్కవరపుకోట, విజయనగరం జిల్లా-535161

**జి.నాగభవానీ ప్రసాద్**

హాబీలు:పుస్తకాలు చదవడం, అడ్రస్:జి.నాగభవానీ ప్రసాద్, సన్నాఫ్ ప్రసాదరావు, మొగలిస్ట్రీట్, గొల్ల ప్రోలు-533445

---

తాడు' అని మీ ఆవిడ చుట్టుప్రక్కల వాళ్ళ చెప్పుకుందనుకో, 'పోన్లే! చిన్న పిల్ల, చిన్నతనం ఏదో చెప్పుకుందిలే అని ించేసి ఉండేదాన్ని'' దయాళు వులా, అమ్నెస్టీ డిక్లేర్ చేస్తున్న ప్రెసిడెంటు పెట్టిందో ఫోజు.

కానీ, ఎఫెక్ట్ కోసం క్షణం ఆగి, అందు ంది ఆవేశంగా–

''అలా పత్రికలకి రాసి తగుదునమ్మా ని ఫొటో పంపించి, స్వంతపేరు, అడ్రస్ కూడా ఇస్తూ, అలా రాస్తుందా? న మొగుడు నా మోచేతి నీళ్ళ తాగి, కుక్కలా పడుంటాడు అని అది అలా ఊర వాడా, దేశం అంతా చాటేస్తుంటే నీకెక్కడా చీమకుట్టినట్లు లేదేంరా? అది వి విన వాళ్ళూ, మీకిద్దరికీ తెలిసిన వాళ్ళూ, నీ ఆఫీసు వాళ్ళూ ఈపాటికి వ్వి నవ్వీ పొట్టచెక్కలై కూర్చుని ఉంటారు. నిన్నో వాజమ్మా, చెవలాయ క్రింద జమకట్టేస్తారు'' ఓవర్ యాక్షన్ కాస్త శృతి మించడంతో ఆయాస వచ్చి, రొప్పుతూ వాక్ప్రవాహానికి 'హాల్ట్' వేసిందావిడ.

కానీ, అప్పటికే ఒక్క మతోన్మాది ఉ పేచాలు, వందమందిని క్షణాల్లో ప్రేరేపించి, ఉద్రేకపరచి, తనలాగా చెయ్య డన్న దాన్ని నిజం చేస్తూ ఆవిడ తన ప్రయత్నంలో సఫలీకృతురాలైపోయిం .

అంతవరకు జడపదార్థంలా ఉండే చిర జీవిలో ఒక్కసారిగా స్పందన కలి గింది. ఆఫీసులో తనని చూసి ఫ్యాన్స్‌తో హా అందరూ చెవులు కొరుక్కో వడం, నవ్వుకోవడం, పదిమందీ తనని త్తి చూపడం, ఇరుగు పొరుగుల ఇకఇకలు, పకపకలు, పెళ్ళాం క్లబ్బు ఫ్రెం ంతా ఇంటికొచ్చి తననో చెవలా యిని చూసినట్లు చూసి, ఆపైన తననో పె పుడు బొచ్చుకుక్కని ముద్దు చేసి నట్లు ముద్దుచేయడం– (అంతా అప్పుడు విధంగానూ అతన్ని బాధపెట్టని, తప్పుగా అనిపించని, కోపం తెప్పించని స టనలే లెండి. కానీ తల్లి పెట్టిన బండెడు గడ్డి తిన్నాక అతన్లో మార్పు వచ్చి ..)

అదంతా ఒక్కసారిగా కళ్ళముందు రీ బై రీల్ రీప్లే అయినట్లె అతనిలో జాగృతీ, చైతన్యం, వీరావేశం, దిబ్బా ది గుండం అన్నీ గండితెగిన ప్రవా హంలా విజృంభించి, ఉరవళ్ళు, పరవళ్ళు ( క్కుతూ ఉవ్వెత్తున లేచాయి!

కొడుకులో క్రమక్రమంగా మొదలై ప్పుడు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న విపరీతపు మార్పుని తిలకిస్తున్న మహ కాళిగారి ఫీలింగ్స్– కురుక్షేత్ర రంగంలో శ్రీకృష్ణుని విశ్వరూపం చూసి ( గ్భాంతుడై నోరు ఆవలించేసినంత పని అయిన అర్జునుడి ఫీలింగ్స్‌కి ఏమా ం తీసిపోవనడంలో అతిశయోక్తి లేదంటే నమ్మండి!

ఆ తర్వాత జరిగిన సంఘటనల్నీ అటు త్యభామాదేవిగారి కుటుంబానికి భయంకరమైన పీడకలల్లా అనిపిస్తే ఇ మహంకాళీదేవిగారు మాత్రం 'టామ్ అండ్ జెర్రీ' కార్టూన్స్ చూస్తున్నట్లు హాయిగా కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేసేవిగా అనిపించాయి!

'తన భార్య తనని చంపుకుని తింటోందనీ, ఆమెనించి తనకు విముక్తి కలి గించండీ' అని తల్లి సూచన మేరకు పత్రికలో వ్యాసం ప్రూఫ్‌గా చూపిస్తూ, కోర్టులో విడాకులకు అర్జీ పడేశాడు చిరంజీవి!

'అయ్యవార్లంగారి కవిత్వానికి తోడు నా స్వంత పైత్యం కొంత' అన్నట్లు తల్లి డిక్టేట్ చేసిన దరఖాస్తుకి తోడు తను కూడా యథాశక్తి తన బుర్రను ఉప యోగించి ఎస్.పి.సి.ఎ (సొసైటీ ఫర్ ద ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు ఏనిమల్స్) సెక్షన్ క్రింద తన కేసు నమోదు చేసేవాడే గానీ, తనంత సాధు జంతువులా, గంగిగోవులా ఉన్నప్పటికీ జంతువుల కేటగిరీలోకి రాడన్న విషయం లాస్ట్ మినిట్‌లో తట్టడంతో ఆ ఆలోచన విరమించుకున్నాడు.

మరికొంత కాలానికి కచాకచి, బాహా బాహి మల్లయుద్ధాలూ, ముష్టిఘా తాలూ (ఇరుపక్షాల లాయర్ల మధ్య కాదండోయ్! ఇరుపక్షాల హోం మినిస్టర్ల మధ్య) రక్తి కట్టిన తర్వాత వాళ్లమ్మ కళ్ళు చల్లగా డైవోర్స్ సాధించేసి, పెళ్లాం అదుపాజ్ఞల్లోంచి (తనకు తెలీకుండానే) తిరిగి తల్లి అదుపాజ్ఞల్లోకి వచ్చేశాడు ఆ బడుద్దాయ్! ఐ మీన్ చిరంజీవి.

అలా అటు చిరంజీవి కథ ఓ కంచికి వెళ్ళగా, ఇలా కూతుర్నీ, మనుమల్నీ తీసుకుని రాత్రికి రాత్రే ఊరు ఖాళీచేసి మరో కంచికి వెళ్ళిపోయారు సత్యభా మాదేవి దంపతులు.

కానీ, అంతవరకూ ''ఎంత అన్యాయం చేసిందీ మీ అత్తమ్మ! కొడుకునీ, కోడల్నీ, వేరుచేసిందే!'' అంటూ బుడిబుడి దీర్ఘాలు తీసిన చుట్టుప్రక్కల వాళ్ళు ఆ తర్వాత–

''హు! వీళ్ళమ్మాయి మిడిసిపాటు చప్పగా అణగారిపోయేలా అత్తగారు భలే శృంగభంగం చేసి, దుమ్ము దులిపేసింది! అసలా పోటీకి ఇదొక్కర్తే ఎంట్రీ పంపించి ఉంటుంది. చవట దద్దమ్మ! తెలివైన వాళ్ళెవరైనా గుట్టు రట్టు చేసు కుంటారా? అదీ అత్తగారు ఇంకా బ్రతికే ఉండగా!? లేకపోతే, మొగుళ్ళనెలా లొంగదీసుకోవాలో దీనికొక్కర్తికే తెలుసన్నట్లు పత్రిక్కి రాస్తుందా? మహ బాగా అయింది. ఈమాత్రం మాకు తెలియదా? పెళ్ళైన మరుక్షణం నించీ మేము చూస్తున్నదే అది కదా!

పెళ్లిలో జీలకర్ర, బెల్లంతో ఆయన తలమీద పెట్టినది చెయ్యే అయినా అది బలిచక్రవర్తి తలమీద పెట్టిన వామనుడి పాదం లాంటిది! నిండుకుండల్లా తొణక లేదు. ఇది తొణికి పీకలమీదికి తెచ్చుకుంది'' అంటూ బుగ్గలు నొక్కు కున్నారు.